ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

ఖైదీలు – ఖైదీల వ్యవసాయాక్షేత్రం, అనంతపురము – **సయ్యద్ భాష, S/o జబ్బార్ సాహెబ్ , ఖైదీ నెంబర్.4515**– పెరోలు పై (30) రోజులు విడుదల మంజూరు ఉత్తర్వులు – జారీ చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం. 971 **తేది:22.10.2021**

ఈ క్రింది వాటిని చూడండి :-

పర్యవేక్షణాధికారి, ఖైదీల వ్యవసాయాక్షేత్రం, అనంతపురము , వారి లేఖ సంఖ్య పి.ఎ.సి /ఎ.టి.పి/జే .ఆర్-1 /1601/2021, తేది.24.09.2021.

-000-

ఉత్తరువు :

సయ్యద్ భాష S/o జబ్బార్ సాహెబ్, ఖైదీనెంబర్.4515 ఖైదీల వ్యవసాయాక్షేత్రం, అనంతపురము, అనంతపురము జిల్లాలో ఉంచిన ఖైదీకి విధించిన ఖైదీ శిక్ష **తన కుటుంబ ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకోనుటకు** ఒక నెల కాలం వరకు నిలిపి వేయాలని దరఖాస్తు చేసారు.

2. అందుచేత 1973, క్రిమినల్ ప్రొసీజరు కోడ్ (1974 లో 2 వ కేంద్రచట్టం) 432 వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, ఖైదీల వ్యవసాయాక్షేత్రం, అనంతపురము, అనంతపురము జిల్లాలో ఉంచిన **సయ్యద్ భాష S/o జబ్బార్ సాహెబ్, ఖైదీ నెంబర్.4515** ఖైదీకి విధించిన ఖైదు శిక్షను అమలును క్రింది షరతులనకు, అందుకు ఖైదీ అంగీకారానికి లోబడీ విడుదల తేది నుండి 30 రోజులు వరకు ఇందుమూలంగా నిలిపివేస్తున్నది.

(i) ఏ కారణాలను పురస్కరించుకొని పెరోలు పై విడుదల చేశారో ఆ కారణాలు అసత్యమైనవని కనుగోన్నట్లయితే పోలీసులు ఆ ఖైదీని నిర్బంధించి వెంటనే జైలుకు పంపాలి. అందు మీదట ఈ ఉత్తరువు రద్దు కావాలి, ఆంధ్ర ప్రదేశ్ జైళ్ళ మాన్యువల్ నిర్బంధించిన విధంగా ఖైదీని శిక్షించాలి.

(ii) ఖైదీ పెరోలు పై విడుదలైన కాలంలో **రాజు నగర్ కాలనీ, పీలేరు (గ్రామం & మండలం), చిత్తూరు జిల్లాలో** తన కుటుంబముతో నివసించాలి. ఈ ప్రాంతం పై అధికార పరిధిగల పోలీసు స్టేషనుకు చెందిన సబ్ –ఇన్స్పెక్టర్ నుండి స్పష్టమైన వ్రాత పూర్వక అనుమతి లేనిదే ఆ ప్రాంతపు హద్దులను దాటి వెళ్ళకూడదు.

(iii) ఖైదీ, పెరోలు కాలంలో ప్రతి రోజు 1965లో 8వ చట్టం 13 వ విభాగం క్రింద నియుమితులైన గ్రామా సహాయకుని ఎదుట స్వయంగా హాజరై ఆయన సమక్షంలో తాను ప్రతిరోజు హాజరైనట్లు నిదర్శనంగా నిర్ణీత నమూనాలో సంతకం చేయాలి, లేదా బొటన వ్రేలిముద్ర వేయాలి. ఖైదీ పెరోలు కాలంలో పోలీసు స్టేషనువున్న చోట నివసిస్తున్నట్లైతే, ఆ కాలంలో ప్రతిరోజు పోలీసు స్టేషనుకు హాజరై ప్రతి రోజు హాజరైనట్లు నిదర్శనంగా నిర్ణీత నమూనాలో సంతకం చేయాలి లేదా బ్రొటనవ్రేలిముద్ర వేయాలి.

(iv) తత్కాలంలో అమలులోవున్న ఏ శాసనం క్రిందనైన శిక్షించదగు నేరాన్ని ఖైదీ చేయకూడదు.

(v) పేరుమోసి, చెడు నడవడికగల వారితో ఖైదీ సంబంధం పెట్టుకోకూడదు లేదా దుర్వ్యసన జీవితాన్ని గడపకూడదు.

(vi) ఖైదీ పార్టీ రాజకీయాల్లో పాల్గొనకూడదు. ఎట్టి రాజకీయ ప్రచారాన్ని చేయకూడదు.

(vii) ఖైదీల వ్యవసాయాక్షేత్రం, అనంతపురము, సూపరింటెండెంటు అవసరమైన **వ్యక్తిగత బాండ్లు** పొందిన తరువాత ఖైదీని విడుదల చేయాలి.

(viii) రాకపోకలకు అయ్యే ప్రయాణ ఖర్చులు ఖైదీయే భరించాలి.

(ix) పెరోలుపై విడుదలైన కాలం ముగియగానే ఖైదీల వ్యవసాయాక్షేత్రం, అనంతపురము సూపరింటెండెంటుకు ఖైదీ తానె స్వయంగా లొంగిపోవాలి.

(ద.త్రి.చూ)

(x) ఖైదీ పెరోలు కాలంలో పైన పేర్కొన్న **(i)** నుండి **(ix)** వరకు గల షరతుల ఉల్లంఘనకు పాల్పడినట్లు కనుగొన్న సందర్భంలో పోలీసులు ఖైదీని నిర్బంధించి, తిరిగి జైలుకు పంపాలి. అటు మీదట ఉత్తరువు రద్దు కావాలి. ఆంధ్ర ప్రదేశ్ జైళ్ళ నియమ సంవుటిలో నిబంధించిన విధంగా ఖైదీని శిక్షించాలి.

(xi) ఖైదీ ఈ ఉత్తరువు జారీ అయిన తేదీ నుండి ఆరు మాసాల లోపల పెరోలును వినియోగించుకోనట్లైతే ఉత్తరువు దానంతటదే రద్దువుతుంది.

(xii) పెరోలు పొడగింపును మంజూరు చేయరాదు.

జైల్స్ సూపరింటెండెంటు సంబంధిచిన పోలీసు సూపరింటెండెంటుకు, స్థానిక పోలీసులకు ఈ విషయాన్ని గురించి తెలియజేస్తూ వెంటనే అవసరమైన చర్యతీసుకుని పెరోలు పై ఖైదీ విడుదల చేసేముందు ఆ ఖైదీకి పైన పేర్కొన్న షరతుల ప్రభావం గురించి వివరంగా వివరించాలి.

3. **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, చిత్తూరు జిల్లా** పైన పేర్కొన్న (i) వ షరతు విషయంలో సంబంధించిన స్థానిక పోలీసులను ఆదేశించి, పెరోలు పై విడుదల చేసిన కాలంలో ఖైదీపై సరైన నిఘా వేసి ఉంచాలి. పెరోలు కాలం ముగిసిన పిమ్మట ఖైదీ జైలుకురాక పోయినట్లయితే **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు** ఆ ఖైదీని నిర్బందించి మరల జైలుకు పంపాలి.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

కుమార్ విశ్వజిత్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికీ :-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, ఖైదీల వ్యవసాయాక్షేత్రం, అనంతపురము, అనంతపురము జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, చిత్తూరు జిల్లా.

అదనపు జిల్లా ప్రొబేషను అధికారి, (ఎఫ్.ఎ.సి) మదనపల్లి, చిత్తూరు జిల్లా.

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్, గులాబితోట , దుర్గాపురం,
విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్.

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

విభాగాదికారి